10-11-2015 ఉదయము మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

## " మధురమైన పిల్లలారా – ఈ ప్రపంచమంతా రోగుల అతి పెద్ద చికిత్సాలయము (Hospital \ ఆసుపత్రి), ప్రపంచమంతటినీ నిరోగిగా చేసేందుకు బాబా వచ్చారు "

ప్రశ్న:- వాడిపోకుండా ఉండుటకు లేదా దు:ఖపుటలలు ఎప్పటికీ రాకుండుటకు ఏ స్మృతి ఉండాలి ?

సమా:- ఇప్పుడు మీ ఈ పురాతన ప్రపంచమును, పురాతన శరీరమును వదలి ఇంటికి వెళ్లి మరలా క్రొత్త ప్రపంచములో పునర్జన్మ తీసుకుంటాము, మేమిప్పుడు రాజ్యములోనికి వెళ్ళేందుకు రాజయోగమును నేర్చుకుంటున్నాము. పిల్లలైన మా కొరకు తండ్రి ఆత్మిక రాజ్యమును స్థాపన చేస్తున్నారు - ఈ స్మృతి ఉన్నట్లయితే దు:ఖపుటల రాజాలదు.

పాట:- తల్లివీ నీవే, తండ్రివీ నీవే,........... (తుమ్ హీ హెూ మాతా, తుమ్ హీ పితా హెూ,.........)

ఓంశాంతి. ఈ పాటలు పిల్లలైన మీ కొరకు కాదు. ఇవి క్రొత్త-క్రొత్తవారికి అర్థము చేయించేందుకు. అలాగని దీని అర్థము ఇక్కడున్న వారందరూ బుద్ధివంతులేనని కూడా కాదు. మూర్ఖులను వివేకవంతులుగా తయారు చేయుట జరుగుతుంది. మనమెంత తెలివిహీనులుగా ఉండినామో పిల్లలైన మీకు తెలుసు. పాఠశాలలో చదువుకునే పిల్లలు చాలా వివేకవంతులుగా అయినట్లు, ఇప్పుడీ తండ్రి మనలను వివేకవంతులుగా తయారు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ-తమ తెలివి ద్వారా బ్యారిస్టర్, ఇంజనీర్....... మొదలైనవారిగా అవుతారు కానీ ఇది ఆత్మను జ్ఞానవంతముగా చేయుటకు. ఆత్మయే శరీరము ద్వారా చదువుతుంది. కానీ బాహ్యములో లభించే శిక్షణంతా అల్పకాల శరీర నిర్వహణార్థమే. కొంతమంది.....కొద్దిగా సుఖపడటానికి, ధనము, ఉద్యోగము మొదలైనవి సులభంగా పొందుటకు, బ్రతుకుతెరువు కొరకు, హిందువులు క్రైస్తవులుగా మతమార్పిడి కూడా సిద్ధమవుతూ ఉంటారు. ఇది రోగుల ప్రపంచము కావున మనము మొట్టమొదట ఆత్మాభిమానులుగా అవ్వవలసి ఉంటుందని పిల్లలైన మీకిప్పుడు తెలుసు. ఇదే ముఖ్యమైన విషయము. 'రోగులు' గా కాని మనుష్యులు ఎవ్వరూ లేరు. ఏదో ఒక వ్యాధి, కొంచెములో కొంచమైనా తప్పక ఉంటుంది. ఈ ప్రపంచమంతా అతి పెద్ద హాస్పిటల్. ఇందులోని మనుష్యులందరూ పతితులుగా, రోగులుగా ఉన్నారు. ఆయువు కూడా చాలా తక్కువగా ఉంటుంది. అకస్మాత్తుగా మృత్యుపాలవుతూ ఉంటారు. మృత్యుకోరలకు(కాలుని పంజాలో) చిక్కుకుపోతారు. ఇది కూడా పిల్లలైన మీకు తెలుసు. పిల్లలైన మీరు కేవలం భారతదేశానికే కాక మొత్తము విశ్వానికంతటికీ గుప్తరీతిలో సేవ చేస్తారు. ముఖ్యమైన విషయము - తండ్రిని గురించి ఎవ్వరికీ తెలియదు. మనుష్యులై ఉండి పారలౌకిక తండ్రి గురించి తెలియదు. వారి పట్ల ప్రీతిని ఉంచరు. ఇప్పుడు తండ్రి అంటున్నారు - "నా పట్ల ప్రేమను కలిగి ఉండండి, మీరు నా పై ప్రేమ ఉంచుతూ నా జతలో వాపస్ ఇంటికి రావాలి. వాపస్ వెళ్ళేంతవరకు ఈ ఛీ-ఛీ ప్రపంచములో ఉండవలసి ఉంటుంది." మొట్టమొదట మీరు దేహాభిమానుల నుండి దేహీ - అభిమానులుగా కండి అప్పుడు మీరు ధారణ చేయగలరు, తండ్రిని స్మృతి చేయగలరు. దేహీ - అభిమానులుగా కాలేదంటే ఎందుకూ పనికి రారు. అందరూ దేహాభిమానులే. మేము ఆత్మాభిమానులుగా కాలేకపోయినా, తండ్రిని తలంపు చేయలేకపోయినా, మనము మునుపటిలాగానే ఉన్నట్లని మీకు తెలుసు.

ముఖ్యమైన విషయమేమంటే - దేహీ-అభిమానులుగా అవ్వడము. రచనను గురించి తెలుసుకోవడం కాదు. రచయిత మరియు రచనల జ్ఞానమని గాయనము కూడా చేయబడుతుంది. మొదట రచన తరువాత రచయిత జ్ఞానమని చెప్పరు. మొదట రచయిత, వారే తండ్రి. 'ఓ గాడ్‌ఫాదర్!' అని కూడా అంటారు. వారు వచ్చి పిల్లలైన మిమ్ములను తమ సమానముగా తయారు చేస్తారు. తండ్రి(శివబాబా) సదా ఆత్మాభిమానిగానే ఉంటారు. అందువలన వారు సుప్రీమ్ అయినారు. "నేను ఆత్మాభిమానిగా అయ్యే ఉన్నాను" అని తండ్రి అంటారు. ఎవరిలో ప్రవేశించానో అతనిని(బ్రహ్మాబాబాను) కూడా ఆత్మాభిమానిగా చేస్తాను. ఇతనిని మార్పు చేయుటకు ఇతనిలో ప్రవేశిస్తాను. ఎందుకనగా ఇతడు కూడా దేహాభిమానిగా ఉండేవాడు. నిన్ను నీవు ఆత్మగా భావించి నన్ను యథార్థ రీతిలో స్మృతి చేయమని ఇతడికి కూడా చెప్తాను. ఆత్మ వేరని,...... జీవము(శరీరము) వేరని,...... భావించేవారు కూడా చాలా మంది ఉన్నారు. ఆత్మ శరీరము నుండి వెళ్ళిపోయిందంటే రెండు వస్తువులు ఉన్నట్లే కదా! మీరు ఆత్మలని తండ్రి అర్థము చేయిస్తున్నారు. ఆత్మయే పునర్జన్మ తీసుకుంటుంది. ఆత్మనే శరీరమును తీసుకొని పాత్ర చేస్తుంది. మిమ్ములను మీరు ఆత్మగా భావించమని బాబా పలుమార్లు మళ్ళీ మళ్ళీ తెలుపుచున్నారు. ఇందులోనే ఎక్కువ శ్రమ చేయవలసి ఉంటుంది. విద్యార్థులు చదువుకునేందుకు ఏకాంతములో, తోటలు మొదలైన స్థలములకు వెళ్తారు. చర్చి ఫాదర్లు కూడా కాలినడకన వాహ్యాళికి(వాకింగ్) వెళ్ళినప్పుడు పూర్తి శాంతముగా ఉంటారు. వారెవ్వరూ ఆత్మాభిమానులుగా ఉండరు. 'క్రీస్తు స్మృతి'లో ఉంటారు. ఇంట్లో ఉంటూ కూడా స్మృతి చేయవచ్చు కాని ప్రత్యేకముగా క్రీస్తును స్మృతి చేయుటకు ఏకాంతములోకి వెళ్తారు. అంతేకాక వారు ఇతరవైపు చూడరు. ఎవరైతే బాగా, మంచిగా ఉంటారో, వారు మేము క్రీస్తును స్మృతి చేస్తూ చేస్తూ వారి వద్దకు వెళ్లిపోతామని భావిస్తారు. క్రీస్తు స్వర్గములో కూర్చున్నాడని, మేము కూడా హెవెన్‌లోకి వెళ్తామని భావిస్తారు. ఏసుక్రీస్తు హెవెన్లీ గాడ్‌ఫాదర్ వద్దకు వెళ్లాడని, మేము కూడా స్మృతి చేస్తూ చేస్తూ హెవెన్లీ గాడ్‌ఫాదర్ వద్దకు వెళ్తామని భావిస్తారు. క్రైస్తవులంతా వారి పిల్లలమని భావిస్తారు. వారిలో కొంత జ్ఞానము మంచిగానే ఉంది, కాని వారు ఇలా భావించడము తప్పు అని మీరంటారు ఎందుకంటే ఏసుక్రీస్తు ఆత్మ పైకి వెళ్ళనే లేదు. క్రీస్తు అనే పేరు శరీరానికి చెందినది, అతడినే శిలువ పైకి ఎక్కించారు. ఆత్మ ఉరికంబము(Cross) పైకి ఎక్కదు. కాబట్టి ఇప్పుడు క్రీస్తు ఆత్మ గాడ్‌ఫాదర్ వద్దకు వెళ్ళినదనుట కూడా తప్పే అవుతుంది. ఎవరైనా వాపస్ ఎలా వెళ్తారు. (కల్పాంతమున తండ్రే వచ్చి తన జతలో అందరినీ తీసుకెళ్లే వరకు ఎవ్వరూ పరంధామమునకు వెళ్లలేరు.) ప్రతీ ఒక్కరూ స్థాపన, తర్వాత పాలన తప్పక చేయవలసి ఉంటుంది. ఇంటికి సున్నము కొట్టించడం వంటివి జరుగుతాయి. ఇది కూడా పాలన చేయుటే కదా! అని పిల్లలైన మీరు అంటారు. ఇప్పుడు మీరు బేహద్ తండ్రిని స్మృతి చేయండి. ఈ జ్ఞానము అనంతమైన తండ్రి తప్ప ఇంకెవరూ ఇవ్వలేరు. స్వ కళ్యాణము చేసుకోవాలి. రోగులుగా ఉన్న మీరు నిరోగులుగా అవ్వాలి. ఇది రోగగ్రస్థుల అతిపెద్ద హాస్పిటల్. పూర్తి విశ్వమంతా రోగుల హాస్పిటల్. రోగులు తప్పకుండా త్వరగా చనిపోతారు. తండ్రి వచ్చి ఈ మొత్తం విశ్వమంతటినీ నిరోగిగా తయారు చేస్తారు. ఇక్కడే నిరోగులుగా అవుతారని కాదు. నిరోగులు ఉండేది క్రొత్త ప్రపంచములోనే, పాత ప్రపంచములో నిరోగులుండరు. ఈ లక్ష్మీనారాయణులు నిరోగులు, సదా ఆరోగ్యవంతులు. అక్కడ ఆయువు కూడా ఎక్కువగా ఉంటుంది. రోగి వికారిగా ఉంటాడు కానీ నిర్వికారులు

రోగులుగా కారు. వారు సంపూర్ణ నిర్వికారులని తండ్రి చెప్తున్నారు. ఈ సమయంలో పూర్తి విశ్వమంతా ప్రత్యేకించి భారతదేశము రోగగ్రస్థమై ఉందని తండ్రి చెప్తున్నారు. పిల్లలైన మీరు మొట్టమొదట నిరోగి ప్రపంచములోకి వస్తారు. స్మృతియాత్ర ద్వారా నిరోగులుగా అవుతారు. స్మృతి ద్వారా మీరు తమ పరంధామమునకు చేరుకుంటారు. ఇది కూడా ఒక(ఆత్మిక) యాత్రే. "ఆత్మ యొక్క యాత్ర", ఇది తండ్రి అయిన పరమాత్మ వద్దకు చేరుకొనే యాత్ర. ఇది ఆత్మిక యాత్ర(ఆధ్యాత్మిక యాత్ర). ఈ పదానికి అర్థము ఏమిటో ఎవ్వరికీ తెలియదు. మీరు కూడా నంబరువారుగా అర్థము చేసుకుంటారు కానీ మర్చిపోతారు. ఇది ముఖ్యమైన విషయము, అర్థము చేయించుట కూడా చాలా సులభము. కానీ ఎవరైతే ఆత్మిక యాత్రలో ఉంటారో వారే అర్థము చేయించగలరు. స్వయములో ధారణ లేకపోతే ఇతరులకు చెప్పినప్పుడు ఆ బాణము తగలదు. సత్యత అను పదును(జౌహర్) ఉండాలి. మేము బాబాను చెప్పలేనంత స్మృతి చేస్తున్నాము. పతిని స్త్రీ ఎంతగా తలుచుకుంటూ ఉంటుంది! శివబాబా పతులకు పతి, తండ్రులకు తండ్రి, గురువులకు గురువు. ఆ గురువులు కూడా ఈ తండ్రినే స్మృతి చేస్తారు. ఏసుక్రీస్తు కూడా తండ్రినే స్మృతి చేసేవాడు. కానీ వారిని గురించి యదార్థముగా ఎవ్వరికీ తెలియదు. స్వయంగా తండ్రి వచ్చి తన పరిచయాన్నిచ్చి గుర్తింపజేసుకుంటారు. భారతవాసులకే తండ్రి గురించి వివరాలు తెలియకుంటే ఇతరులకు ఎలా తెలుస్తుంది? విదేశాల నుండి యోగాన్ని నేర్చుకొనుటకు ఇక్కడకు వస్తారు. ప్రాచీన యోగాన్ని భగవంతుడే నేర్పిస్తారని వారు భావిస్తారు. కానీ ఇది కేవలం భావనయే(ఊహయే). "సత్యమైన యోగమును నేను కల్ప-కల్పము, పూర్తి కల్పములో ఒక్కసారి మాత్రమే నేర్పిస్తానని" తండ్రి తెలియజేస్తున్నారు. ముఖ్యమైన విషయమేమంటే స్వయంను ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి. దీనినే ఆత్మిక యోగమని అంటారు. మిగిలినవన్నీ శారీరిక యోగాలు. బ్రహ్మ తత్వముతో(పరంధామముతో) యోగాన్ని జోడిస్తారు. అది కూడా తండ్రి కాదు. అది మహాతత్వము, నివసించే స్థానము కనుక తండ్రి ఒక్కరే సత్యమైనవారు. ఒక్క తండ్రినే సత్యమని అంటారు. తండ్రి ఎలా సత్యమైనవారో కూడా భారతవాసులకు తెలియదు. వారే సత్య ఖండమును స్థాపన చేస్తారు. సత్య ఖండము మరియు అసత్య ఖండము. మీరు సత్య ఖండములో ఉండినప్పుడు అక్కడ రావణ రాజ్యమే ఉండదు. అర్థకల్పము తర్వాతే రావణ రాజ్యము, అసత్య ఖండము ప్రారంభమౌతుంది. పూర్తి సత్య ఖండమని సత్యయుగాన్ని అంటారు. అసత్య ఖండము పూర్తి కలియుగాంతము వరకు ఉంటుంది, ఇప్పుడు మీరు సంగమ యుగములో కూర్చుని ఉన్నారు. అక్కడా లేరు, ఇక్కడా లేరు. (సత్యయుగములోనూ లేరు, కలియుగములోనూ లేరు.) మీరు యాత్ర చేస్తున్నారు. ఆత్మయే ప్రయాణిస్తుంది, శరీరము కాదు. తండ్రి వచ్చి యాత్ర చేయుట నేర్పిస్తారు. ఇక్కడి నుంచి అక్కడకు వెళ్ళాలి. మీకిది నేర్పిస్తారు. వారు 'స్టార్స్' (నక్షత్రాలు), 'మూన్'(చంద్రుని) వైపు ప్రయాణము చేస్తారు. అందులో లాభమేమీ లేదని మీకిప్పుడు తెలుసు. వీటి ద్వారానే పూర్తిగా వినాశనము జరగాలి. ఈ శ్రమ అంతా వ్యర్థమే. ఏవైతే సైన్సు ద్వారా తయారవుతాయో ఆ వస్తువులన్నీ భవిష్యత్తులో మీకే పనికి వస్తాయి. ఇది తయారైన డ్రామా. బేహద్ తండ్రి చదివిస్తున్నారంటే ఎంత గౌరవముంచాలి. సాధారణముగానే టీచరుకు చాలా గౌరవమునిస్తారు. మంచి రీతిలో చదువుకొని పాస్ కమ్మని టీచర్ ఆజ్ఞాపిస్తారు. ఒకవేళ ఆజ్ఞను అంగీకరించకపోతే పాస్ కారు. మిమ్ములను విశ్వానికి అధిపతులుగా చేసేందుకే చదివిస్తానని తండ్రి చెప్తున్నారు. ఈ లక్ష్మీనారాయణలు యజమానులు. భలే ప్రజలు కూడా మాలికులే. అయితే హోదాలు వేరు వేరుగా

ఉంటాయి కదా! భారతదేశవాసులు కూడా అందరూ మేమే మాలికులమని అంటారు కదా. పేదవారు కూడా తాము యజమానులమని భావిస్తారు. రాజులకు, ప్రజలకు ఎంత తేడా ఉంటుంది. జ్ఞానములో ఉండే తేడా బట్టే పదవులలో కూడా తేడాలు ఉంటాయి. జ్ఞానములో కూడా కుశాగ్ర బుద్ధులగా (నేర్పరులుగా) అవ్వాలి. పవిత్రత కూడా అవసరమే. ఆరోగ్యము-సంపద రెండూ ఉండాలి. స్వర్గములో అన్నీ ఉంటాయి కదా! మన 'ఎయిమ్-ఆబ్జక్ట్'(లక్ష్యము-ఉద్ధేశ్యము/Aim-Object)లను తండ్రి తెలిపించారు. ప్రపంచములో ఇంకెవ్వరి బుద్ధిలోనూ ఈ లక్ష్యము-ఉద్ధేశ్యాలు ఉండవు. మేము ఇలా తయారవుతామని మీరు క్షణములో చెప్పగలరు. విశ్వమంతటా మన రాజధానినే ఉంటుంది. ఇప్పుడిక్కడ పంచాయితీ రాజ్యాలున్నాయి. మొదట ద్వికిరీటధారులుగా ఉండేవారు. తర్వాత ఒకే కిరీటము ఉండేది, ఇప్పుడు ఏ కిరీటమూ లేదు. " ద్వి కిరీటధారుల ఎదుట ఏకకిరీటధారులందరూ తల వంచుతున్నట్లున్న చిత్రమునుంచమని" బాబా మురళీలలో కూడా చెప్పేవారు. "నేను మిమ్ములను రాజాధి రాజులుగా ద్వికిరీటధారులుగా చేస్తానని" తండ్రి చెప్తున్నారు. అది అల్పకాలము కొరకు, ఇది 21 జన్మల కొరకు. మొదటి ముఖ్యమైన విషయము - పావనముగా అవ్వాలి. వచ్చి మమ్ములను పతితుల నుండి పావనముగా తయారు చేయమని పిలుస్తారు. అంతేకానీ రాజులుగా తయారు చేయమని పిలువరు. ఇప్పుడు పిల్లలైన మీది అనంతమైన సన్యాసము. ఈ ప్రపంచము నుండి దూరంగా మన ఇంటికి(పరంధామమునకు) వెళ్ళిపోతాము, తర్వాత స్వర్గములోకి వస్తాము. స్వర్గములోకి వెళ్తామని, రాజ్యము లభిస్తుందని మనకు ఎంతో సంతోషముండాలి. మరి వాడిపోవటము, అసంతృప్తి, దు:ఖము కలగడములాంటివి ఎందుకు వస్తాయి? ఆత్మలైన మనము ఇంటికి వెళ్ళి, అక్కడ నుండి క్రొత్త ప్రపంచములో పునర్జన్మను పొందుతాము. పిల్లలకు స్థిరమైన ఖుషీ ఎందుకు ఉండదు? - " మాయ నుండి ప్రతిఘటన(అపోజిషన్) చాలా ఎక్కువగా ఉంది, అందువల్లనే ఖుషీ తగ్గిపోతుంది. నన్ను స్మృతి చేసినట్లయితే జన్మ-జన్మల పాపాలు భస్మమైపోతాయి" అని స్వయంగా తండ్రే చెప్తున్నారు. మీరు స్వదర్శన చక్రధారులుగా అవుతారు మరలా మనము మన రాజస్థానమునకు చేరుకుంటామని మీకు తెలుసు. ఇక్కడ భిన్న-భిన్న ప్రకారాల రాజులుండి వెళ్ళిపోయారు. ఇప్పుడు మరలా ఆత్మిక రాజస్థానము తయారు కానున్నది. స్వర్గానికి అధిపతులుగా తయారౌతాము. క్రైస్తవులకు స్వర్గమంటే ఏమిటో తెలియదు. వారు ముక్తిధామమునే స్వర్గమని అనేస్తారు. హెవెన్లీ గాడ్‌ఫాదర్ హెవెన్‌లో ఉంటారని కాదు, వారు శాంతిధామములో ఉంటారు. ఇప్పుడు మీరు ప్యారడైజ్(స్వర్గం)లోకి వెళ్ళుటకు పురుషార్థము చేస్తారు. ఈ తేడాను తెలియజేయాలి. గాడ్‌ఫాదర్ ముక్తిధామములో ఉంటారు. స్వర్గమని క్రొత్త ప్రపంచాన్ని అంటారు. అచ్చట క్రైస్తవులు ఉండరు. 'ఫాదరే' వచ్చి స్వర్గమును(ప్యారడైజ్‌ను) స్థాపన చేస్తారు. మీరు దేనినైతే శాంతిధామము అని అంటారో దానిని క్రైస్తవ ధర్మమువారు హెవెన్‌గా భావిస్తారు. ఇవన్నీ అర్థము చేసుకోవలసిన విషయాలు.

జ్ఞానము చాలా సహజమని తండ్రి అంటున్నారు - " ఇది పవిత్రులుగా అయ్యే జ్ఞానము, ముక్తి - జీవన్ముక్తిలోకి వెళ్ళేందుకు జ్ఞానము తండ్రియే ఇస్తారు. " ఎవరికైనా ఉరిశిక్ష వేసినప్పుడు వారు మేము భగవంతుని దగ్గరకు వెళ్తామని భావిస్తారు, ఉరివేసేవారు కూడా ఇష్టదైవాన్ని స్మరించుకోమని చెప్తారు. భగవంతుని గురించి ఇరువురికీ తెలియదు. ఆ సమయములో వారికి సంబంధించిన బంధు-మిత్రులు

మొదలైనవారే గుర్తొస్తారు. అంతిమకాలములో ఎవరు స్త్రీని స్మరిస్తారో వారు వెళ్ళి............(అంత్‌కాల్ జో స్త్రీ సిమరే).......... అని గాయనము కూడా ఉంది. ఎవరో ఒకరు తప్పక గుర్తొస్తారు. సత్యయుగములో నిర్మోహులుగా ఉంటారు. ఒక శరీరమును వదిలి ఇంకొక దానిని తీసుకొంటామని అక్కడి వారికి తెలుసు. అక్కడ స్మృతి చేయవలసిన అవసరముండదు. ఇక్కడ దు:ఖమున్నది కనుకనే అందరూ స్మృతి చేస్తారు. భగవంతుని నుండి ఏదైనా లభిస్తుందని ఇక్కడ ప్రార్థిస్తారు. అక్కడైతే అన్నీ లభించే ఉంటాయి. మా ఉద్ధేశ్యము మనుష్యులను ఆస్తికులుగా, సనాథలుగా తయారు చేయడమని మీరు చెప్తారు. ఇప్పుడు అందరూ అనాథలైపోయారు, మనము సనాథలుగా అవుతాము. సుఖ-శాంతి-సంపదల ఆస్తిని ఇచ్చేవారు తండ్రి ఒక్కరే. ఈ లక్ష్మీనారాయణులకు ఎంత పెద్ద ఆయువు ఉండేది. మొట్టమొదట భారతీయులకు ఆయువు ఎక్కువగా ఉండేదని కూడా మీరు తెలుసుకున్నారు. ఇప్పుడు తక్కువైపోయింది. ఎందుకు తగ్గిపోయిందో ఎవ్వరికీ తెలియదు. అర్థము చేసుకోవడం, ఇతరులకు అర్థము చేయించడం - ఇది మీకు చాలా సహజమైపోయింది. అది కూడా నెంబరువారుగా ఉన్నారు. అర్థము చేయించే విధానము కూడా ఎవరి పద్ధతి వారిదే. ఎవరు ఎలా ధారణ చేస్తారో వారు అలాగే అర్థము చేయిస్తారు. మంచిది.

**మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. తండ్రి ఎలా సదా ఆత్మాభిమానిగా ఉంటారో, మీరు కూడా ఆత్మాభిమానిగా ఉండేందుకై పూర్తి పురుషార్థము చేయాలి. ఒక్క తండ్రినే హృదయపూర్వకముగా ప్రీతి చేస్తూ చేస్తూ, తండ్రి జతలోనే ఇంటికి వెళ్ళాలి.
2. అనంతమైన తండ్రికి పూర్తిగా గౌరవమునివ్వాలి అనగా తండ్రి ఆజ్ఞానుసారముగా నడవాలి. " పిల్లలూ, బాగా చదువుకొని పాస్ కండి " అని తండ్రి మొదట ఆజ్ఞాపిస్తున్నారు. ఆ అజ్ఞను పాలన చేయాలి.

## వరదానము:- " దేహాభిమానపు రాయల్ రూపాన్ని కూడా సమాప్తము చేసే సాక్షీ మరియు ద్రష్టా భవ "

ఇతరుల మాటలను గౌరవించకుండా తుంచి వేయుట కూడా దేహాభిమానపు రాయల్ రూపము. అది స్వయాన్ని మరియు ఇతరులను అవమానపరుస్తుంది. ఎందుకంటే ఎవరు కట్ చేస్తారో వారికి అభిమానముంటుంది, ఎవరి మాటలను తుంచేశారో వారికి అవమానమనిపిస్తుంది. అందువలన సాక్షి ద్రష్టా అను వరదానాన్ని స్మృతిలో ఉంచుకొని డ్రామా ఢాలు మరియు డ్రామా పట్టాల పై ప్రతి కర్మను, ప్రతి సంకల్పాన్ని చేస్తూ 'నాది' అను రాయల్ రూపాన్ని కూడా సమాప్తము చేసి ప్రతి ఒక్కరి మాటకు గౌరవమివ్వండి, స్నేహమునివ్వండి. అప్పుడు వారు సదా కొరకు సహయోగులైపోతారు.

## స్లోగన్ :- " పరమాత్ముని శ్రీమతమనే జలము ఆధారముతో కర్మ అనే బీజాన్ని శక్తిశాలిగా చెయ్యండి "